GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 26 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## వైభవోపేతంగా ప్రశాంతంగా
## గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వినాయక విగ్రహాల తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలి
- ప్రతి గణేష్ మండపం వద్ద ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలు ఉంచాలి
- ప్రతి గణేష్ మండపానికి లైన్ మెన్ విద్యుత్ కనెక్షన్ అందిస్తారు
- నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జనం పై ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

6లో

## కొండాపూర్‌లో రేవ్‌పార్టీపై దాడి

### ఆరుగురు నిందితుల అరెస్టు కొకైన్, ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం

శేరిలింగంపల్లి, ఆగస్టు 25 : కొండాపూర్‌లో రేవ్‌పార్టీపై ఈగల్ టీం, గచ్చిబౌలి పోలీసులు దాడిచేశారు. ఇద్దరు డ్రగ్స్ పెడ్లర్లతో పాటు ఓ సప్లమ్‌దారుడు, ముగ్గురు కన్జ్యుమర్లను అరెస్టు చేశారు. నిందితుల నుంచి 20 గ్రాముల కొకైన్, 20 గ్రాముల 8 ఎక్టసీ పిల్స్, 3 గ్రాముల ఎండీఎంఎను స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి వివరాలను సోమవారం మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఏపీ తూర్పు గోదావరి జిల్లా, రావులపాలెం మండలం, వెడిరేశ్వరం గ్రామానికి చెందిన తేజ, ఇదే ప్రాంతం జొన్నడ గ్రామానికి చెందిన విక్రమ్ నగరంలోని ప్రగతినగర్‌లో నివాసం ఉంటున్నారు.



# అక్రమ నిర్మాణాలకు అండగా టౌన్ ప్లానింగ్ అధికారులు

### టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారంతోనే అక్కమ నిర్మాణాలు

2లో

- నోటీసులకే పరిమితమైన టౌన్ ప్లానింగ్ అధికారులు..
- అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించని టౌన్ ప్లానింగ్ అధికారులు
- ఆమ్యామ్యాలు అందినందుకే అక్రమ నిర్మాణాలు అనుమంతులేని షెడ్లకు అధికారులు వత్తాసు పలుకుతున్నారా..?
- అధికారులను ప్రసన్నం చేసుకుంటే అక్రమ నిర్మాణాలు షెడ్లు ఎన్నైనా నిర్మించుకోవచ్చా..?
- అనుమతులు లేకుండా సెల్లార్లను తవ్వుతున్న వైనం అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న పరిస్థితి
- చర్యలు తీసుకోవడంలో ఆసక్తి చూపని అధికారులు ప్రశ్నిస్తే సిబ్బంది లేరంటూ బదులు
- రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో రోజురోజుకు పెరిగిపోతున్న అక్రమ నిర్మాణాలు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు

# ఉప ఎన్నికకు కసరత్తు షురూ

- జూబ్లీహిల్స్‌లో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్
- కొత్తగా 79 పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు
- 26లోగా అభ్యంతరాలు తెలపాలని రాజకీయ పార్టీలకు సూచన
- రాజకీయ పార్టీలు, అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ కర్ణన్ సమావేశం


జూబ్లీహిల్స్ ఉపఎన్నిక దృష్ట్యా ఎన్నికల కమిషన్ సూచన మేరకు పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్‌పై అభ్యంతరాలుంటే ఈనెల 26వ తేదీలోగా సమర్పించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ రాజకీయ పార్టీ

2లో



# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మహిళలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట

✈ ఫతేనగర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ క్రాంతి ముదిరాజ్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 25 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో నిరుపేదలకు తెలంగాణ ముఖ్యమంత్రి నేతృత్వంలో కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుస్థిర పాలన అందిస్తోందని ఫతేనగర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ క్రాంతి ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ నిరుపేద పేదింటి మహిళలకు ఉచిత కరెంటు 200 యూనిట్లు, 500 కే గ్యాస్, నిరుపేద మహిళలు నలుమూలలకు ఎక్కడికెళ్లినా ఉచిత బస్సు సౌకర్యం, తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు కొత్తగా బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలించినప్పటికీ ఒక్క రేషన్ కార్డు కూడా అమలు చేయని సర్కారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిరుపేదల ప్రతి ఒక్కరికి కూడా రేషన్ కార్డు పంపిణీ కొనసాగుతుందని, పెళ్లి అయినా 10 నుంచి 12 సంవత్సరాలైనా వాళ్లందరికీ కూడా ఇంతవరకు ఒక రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వమే నిరుపేదల కుటుంబాలకు ఇచ్చే ఆస్కారం కొనసాగించామని, కూకట్ పల్లి నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాలుగా చెరువులు కబ్జాలకు గురవ్వడంతో కేసీఆర్ ప్రభుత్వం అస్తవ్యస్తంగా మారిందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అనిశ్చిత ప్రజలు తిరస్కరించడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన మొట్టమొదటగా హైడ్రా తో కబ్జాలు తొలగించి చెరువుల శృంగీకరణ మొదలుపెట్టారని తెలిపారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో నల్ల చెరువులో బోటింగ్ ఏర్పాటు చేసి ప్రజలందరికి ప్రజా ప్రయోజనాత్మకంగా జరిగిందని తెలిపారు. నేటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రెండు నుంచి రెండున్నర సంవత్సరాలు గడుస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. అదేవిధంగా ప్రతి వారికి కూడా సంక్షేమ పథకాలు అందిస్తూ, రాష్ట్రంలో నిరుద్యోగులకు 60 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, గత పాలకనేతలను సూటిగా ప్రశ్నిస్తున్నా ..రేవంత్ రెడ్డి పాలనలో జరుగుతున్న అభివృద్ధి కూకట్ పల్లి శాసనసభ్యుడి కళ్ళకు కనిపించడం లేదా? అవి అవాస్తవాలు కాదా అని ప్రజలు కూడా ఆలోచించాలని సూచించారు.

# అక్రమ నిర్మాణాలకు అండగా టౌన్ ప్లానింగ్ అధికారులు

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మున్సిపల్ శాఖ విధులను సక్రమంగా నిర్వహిస్తుందా అనే సందేహం కలుగుతుంది. స్థానికంగా అక్రమ నిర్మాణాలు సెల్లార్లను చేపడుతున్న అధికారులు అడ్డుకోవడంలో వైఫల్యం చెందుతున్నారు. అనుమతులు లేకుండా సెల్లార్లను తవ్వడం అక్రమంగా కట్టడాలను నిర్మించడం పట్ల స్థానికంగా తీవ్ర వ్యతిరేకత వస్తున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు బలం చేకూర్చేలా అధికారుల వ్యవహార శైలి ఉందని ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకుంటే సెల్లార్లను తవ్వడం, అక్రమంగా నిర్మాణాలను చేపట్టడాన్ని అరికట్ట కలిగే వారిని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై వార్త కథనాలు ప్రచురితం అయినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం గమనార్హం. అక్రమంగా సెల్లార్లు నిర్మించడం వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని ప్రజలు తెలుపుతున్నారు. అయినా అధికారులకు కనీసం చీమకుట్టినట్టు కూడా లేదంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ గగన్ పహాడ్ లో షెడ్లను నిర్మిస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు ఆరంఘర్ లో సెల్లార్ నిర్మాణం చేపడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయినా వాటిని సైతం అధికారులు చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మామూళ్లకు అలవాటు పడి వదిలేసారని కొందరు ఆరోపిస్తే, మరికొందరు సరైన సిబ్బంది లేక ఈ నిర్మాణాలపై దృష్టి సారించడం లేదంటూ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అధికారుల నిర్లక్ష్యంతో స్థానికంగా అక్రమ నిర్మాణాలు నిత్యం పరిపాటిగా మారిపోయింది. అయితే అసలు అధికారులు చర్యలు తీసుకోవడంపై ఎందుకు దృష్టి సారించడం లేదని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయినా అధికారులు గుమ్మనంగా ఉంటూ తమకు తోచిన విధంగా చేస్తూ పోతున్నారంటూ తెలుస్తుంది. మామూళ్లకు ఆశపడి ఇలాంటి అక్రమాలను ప్రోత్సహిస్తున్నారా అని అనుమానాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.



సెల్లార్లను విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తున్నారనేది జగమెరిగిన సత్యం.

**నిర్లక్ష్యం ఎందుకు..?**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు సెల్లార్లను ఏర్పాటు చేస్తున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదంటూ ప్రజలు ప్రశ్నలను లేవనెత్తుతున్నారు. అధికారులను ప్రశ్నిస్తే మాట దాటవేసే ధోరణితో మాట్లాడుతున్నారంటూ అధికారులపై ప్రజలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం ఎందుకు అంటూ ప్రజలు మండిపడుతుండడం

**వేధిస్తున్న సిబ్బంది కొరత..?**

**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల విషయంలో అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. అసలు వానాకాలంలో సెల్లర్ తవ్వకాలకు అనుమతులు లేకుండానే సెల్లార్లను తవ్వుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ ను ప్రశ్నిస్తే నోటీసులు ఇచ్చామని చర్యలు తీసుకుంటామని నామమాత్రపు బదులు ఇచ్చినట్లు తెలిపారు. అంతేకాకుండా సిబ్బంది కొరత వేధిస్తున్నట్లు శ్రీధర్ తెలిపారు. అయితే ఈ విషయంపై ప్రజల సైతం పెదవి విరిస్తున్నారు. అసలు చర్యలు తీసుకోవాలంటే సిబ్బందితో సంబంధం లేకుండానే తీసుకోవచ్చు అనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.**

# ఉప ఎన్నికకు కసరత్తు షురూ

(మొదటి పేజీ తరువాయి)

ప్రతినిధులను కోరారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్‌పై నిర్వహించిన సమావేశంలో కర్ణన్ వివరాలు వెల్లడించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు ఉన్న 320 పోలింగ్ స్టేషన్ల స్థానంలో 408 పోలింగ్ స్టేషన్లు ప్రతిపాదించామని తెలిపారు. అదనంగా 79 కొత్త పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. రేషనలైజేషన్ నివేదికను ఈనెల 28వ తేదీలోగా ఈసీకి పంపించాల్సి ఉన్నందున,అభ్యంతరాలను 26వ తేదీలోగా సమర్పించాలని కమిషనర్ సూచించారు.

**ఏజెంట్ల జాబితా ఇవ్వాలి..**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 329 పోలింగ్ స్టేషన్లకు బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓ) అందుబాటులో ఉన్నారని కమిషనర్ తెలిపారు. అయితే కొన్ని రాజకీయ పార్టీలు మాత్రమే బూత్ లెవెల్ ఏజెంట్‌ల జాబితా సమర్పించాయని, ఇంకా ఇవ్వని పార్టీలు వెంటనే జాబితా అందజేయాలని కోరారు. కొత్తగా ఏర్పాటు చేసిన 79 పోలింగ్ స్టేషన్లకు బూత్ లెవెల్ అధికారులను త్వరలోనే నియమిస్తామని చెప్పారు.

**3,767 ఓటర్ దరఖాస్తులు రిజెక్ట్..**

జనవరి 6 నుంచి ఆగస్టు 15 వరకు మొత్తం 19,237 ఓటర్ల నమోదు దరఖాస్తులు అందగా, అందులో 3,767 తిరస్కరించబడ్డాయని, ఇంకా 16 పెండింగ్‌లో ఉన్నాయని కమిషనర్ వివరించారు. ఈ సమావేశంలో ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎన్నికల అదనపు కమిషనర్ మంగతాయారు, జూబ్లీహిల్స్ డిప్యూటీ కమిషనర్ ఈవోఆర్ రజనీకాంత్ రెడ్డి, తహసీల్దార్లు, రాజకీయ పార్టీల తరఫున బహుజన్ సమాజ్ పార్టీ నుంచి సందేష్ కుమార్, బీజేపీ నుంచి వెంకటరమణ, పవన్ కుమార్, సుప్రియ గౌడ్, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి విజయ్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) నుంచి శ్రీనివాసరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి రాజేష్ కుమార్, టీడీపీ నుంచి శ్రీకాంత్, విజయ రత్న, ఏఐఎంఐఎం నుంచి సయ్యద్ ముస్తాక్ కలియుల్లా తదితరులు పాల్గొన్నారు.

**నోడల్ అధికారుల నియామకం..**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లను చేసేందుకు నోడల్ అధికారులను నియమిస్తూ కర్ణన్ ఆదేశాలు జారీ చేశారు. ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు ఈవీఎం, వీవీప్యాట్ నిర్వహణ, ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు ట్రైనింగ్ బాధ్యతలు అప్పగించారు. ట్రాన్స్‌పోర్టు మేనేజ్‌మెంట్ సీటీవో శ్రీనివాస్, మెటీరియల్ మేనేజ్‌మెంట్ అడ్మిన్ అదనపు కమిషనర్ కే వేణుగోపాల్, ఎంసీసీ అదనపు ఎస్పీ సుదర్శన్‌కు అప్పగించారు. లా అండ్ ఆర్డర్, వల్నరబుల్ మ్యాపింగ్, డిస్ట్రిక్ట్ సెక్యూరిటీ ప్లాన్ డీఎస్పీ నర్సింహారెడ్డి, ఖర్చుల పర్యవేక్షణ చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వెంకటేశ్వర రెడ్డి, ఎన్నికల పరిశీలకులు అసిస్టెంట్ వెటర్నరీ అధికారి విల్సన్, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు డమ్మీ బ్యాలెట్ పేపర్, సీపీఆర్వో సెక్షన్ పీఆర్వో దశరథ్‌కు మీడియా కమ్యూనికేషన్, ఎంసీఎంసీ, ఐటీ జాయింట్ కమిషనర్ రాధాకు సైబర్ సెక్యూరిటీ ఐటీ, కంప్యూటరైజేషన్, ఐటీ ఏఈ కార్తీక్ కిరణ్‌కు హెల్ప్‌లైన్, ఐటీ ఏఈ తిరుమల కుమార్‌కు వెబ్ కాస్టింగ్ బాధ్యతలు అప్పగించారు. ఉప ఎన్నిక ఏర్పాట్లను వేగవంతం చేశారు.

# ఎలుకల మందు తీసుకున్న యువకుడికి అరుదైన చికిత్స

✦ప్రాణాలు కాపాడిన యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ బృందం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ ప్రతినిధి )ఆగస్ట్ 25 :** ఎలుకల మందు తీసుకున్న యువకుడికి హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు అరుదైన చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ %ద% దయాబెటాలజిస్ట్ డాక్టర్ దిలీప్ కుమార్ సింగరాజు వివరాలు వెల్లడించారు. ఖమ్మం రూరల్ వెంకటాయపాలెం చెందిన 16 ఏళ్ల బాలుడు యలబత్తిని శ్రీ లక్షిత్ ఎలుకల మందు ( పసుపు భాస్వరం) విషాన్ని తీసుకున్నాడు . మొదట స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందాడు . అయితే కడుపు నొప్పి , వాంతులు , బలహీనమైన కాలేయ పనితీరు , కోగులోపతి , సెరిబ్రల్ ఎడెమాతో అతని పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. అలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు హైటెక్ సిటీ లో ఉన్న యశోద హాస్పిటల్ ను ఆశ్రయించారు . అధునాతన చికిత్స అవసరం అని తెలుసుకొని యశోద హాస్పిటల్స్లో ఉన్న ఇంటర్నల్ మెడిసిన్ , గ్యాస్ట్రో ఎంటరాలజీ , సైకియాట్రీ మరియు వాస్కులర్ సర్జరీలో నిపుణులతో సహా నిపుణుల బృందం పేషంట్ శ్రీ లక్షిత్ ను ఐసియులో చేర్చారు . అతనికి క్రిటికల్ సపోర్టివ్ థెరపీ , యాంటీబయాటిక్స్ , హెపాటోప్రొటెక్టర్లు మరియు ఇంటెన్సివ్ మానిటరింగ్తో పాటు మూడు సెషన్ల హై-వాల్యూమ్ ప్లాస్మా ఎక్స్చేంజ్ (ప్లెక్స్) చేశారని పేర్కొన్నారు . ముఖ్యంగా పసుపు భాస్వరంతో ఎలుకల మందు చాలా ప్రమాదకరమైనది మరియు వెంటనే చికిత్స అందించకపోతే శరీరంలో బహుళ అవయవ




వైఫల్యానికి దారితీస్తుందని అన్నారు . ప్లాస్మా మార్పిడి మరియు బహుళ విభాగ విధానం వంటి అధునాతన చికిత్సలు వెంటనే అందించడం యువ రోగి ప్రాణాలను కాపాడడంలో కీలకమైనవి. అతను బాగా కోలుకోవడం చూసి మేము సంతోషిస్తున్నాము అని అన్నారు . పూర్తి చికిత్స తర్వాత , అతని కాలేయ పనితీరు మరియు గడ్డకట్టే విధానం గణనీయంగా మెరుగుపడిందన్నారు . 2025 జూలై 29న అతను డిశ్చార్జ్ చేసామని అతనికి మానసిక చికిత్సతో పాటు కొన్ని కన్సల్టేషన్ తీసుకోవాలని డాక్టర్లు సూచించారు . అటువంటి విషపూరిత పదార్థాలను ప్రమాదవశాత్తు లేదా ఉద్దేశపూర్వకంగా తీసుకోవడంపై సరైన అవగాహన మరియు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు . యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ క్రిటికల్ కేర్ మరియు అత్యవసర వైద్యంలో ముందంజలో ఉందని అత్యాధునిక సౌకర్యాలు మరియు సంక్లిష్ట వైద్య అత్యవసర పరిస్థితులకు 24 గంటలూ సంరక్షణ అందించే అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులు ఉన్నారన్నారు .



# యూరియా కొరత రైతన్న కుతకుత

**అమనగల్లు క్రైమ్ మిర్రర్ :** రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతను తీర్చాలని కల్వకుర్తి నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం ఇచ్చి వినూత్న రీతిలో తమ నిరసన వ్యక్తం చేసిన రైతులు ఆమనగల్ మున్సిపాలిటీ రైతులు తమ పొలం పనులను పక్కనపెట్టి యూరియా కోసం రోడ్ ఎక్కుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉన్న ప్రభుత్వం యూరియా కొరత తీర్చకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన ఆమనగల్ మున్సిపాలిటీ రైతులు ఇప్పటికైనా ప్రభుత్వం యూరియా కొరతను తీర్చాలని డిమాండ్ చేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి జిల్లా కిసాన్ మోర్చా నాయకుడు నాగార్జునరెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గోరటి నర్సింహ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెక్కల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ దుడ్డు కృష యాదవ్, జిల్లా పార్లమెంట్ కో కన్వీనర్ నేనావత్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ బిజెపి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, నర్సింహగుండ్రాతి రమేష్, అప్పం శివ, కర్నాటి జగన్ రెడ్డి రామస్వామి పకీర, గోరటి నర్సింహబిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మట్టి విగ్రహాలు వాడుదాం పర్యావరణాన్ని కాపాడుదాం"

❐ డివైఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి గుడ్డేటి సూర్జిత్

**యాదాద్రి భువనగిరి, ఆగష్టు 25(క్రైమ్ మిర్రర్):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాబోయే వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించుకోవాలని డివైఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి గుడ్డేటి సుజిత్ విజ్ఞప్తి చేశారు. "ప్రతి ఏడాది ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఒపి) విగ్రహాల వల్ల జలమార్గాలు, చెరువులు,వాగులు, నదులు తీవ్రంగా కలుషితం అవుతున్నాయి. ఆ రసాయనాల ప్రభావం వల్ల చేపలతో పాటు నీటి జీవ వ్యవస్థ మొత్తం నాశనం అవుతుంది.భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడాలంటే మట్టి విగ్రహాలు ఉపయోగం తప్పనిసరి" అని అన్నారు.గ్రహాల రూపకల్పనలోను, వాటి వినియోగంలోనూ స్థానిక



కూలీలు,శిల్పిలు, మట్టి కార్మికులు ఆధారపడతారని, మట్టి విగ్రహాలు వాడటం వల్ల వారికి ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంలో యువతను పర్యావరణ పరిరక్షణలో ముందుండి అవగాహన కల్పించాలని,ప్రతి ఇంటా మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని గుడ్డేటి సుజిత్ పిలుపునిచ్చారు.

# అక్రమ చర్చి నిర్మాణాన్ని కూల్చివేయాలి

❐ అన్యమత ప్రచారం, ప్రార్థనలు చేసే వారి కుటుంబాలకు కుల, ఆదాయం పత్రాలు ఇవ్వకూడదు

❐ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 25(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అక్రమంగా చర్చ్ నిర్మించి అన్యమత ప్రచారం చేస్తున్నారు. గ్రామ కంఠానికి చెందిన భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టి వృద్ధులకు, వికలాంగులకు బిర్యానీ, వళ్ళు నొప్పులకు నూనెలు, మాత్రలు ఇచ్చి వారితో ప్రార్థనలు చేయిస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండల ఎమ్మార్వో కి నిర్వాహకుల, అక్కడ ప్రార్థనలాల్లో పాల్గొనే వారికి కుల ఆదాయం ధ్రువపాత్రలు ఇవ్వకూడదు అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అక్రమంగా నిర్మించిన చర్చిని కూల్చివేయాలు అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ సంస్థాన్ నారాయణపురం మండల ఉపాధ్యక్షులు రాసామళ్ళ ముత్యాలు, ప్రధాన కార్యదర్శి పట్నం బాలకృష్ణ,వి. హెచ్. పి కార్యకర్తలు నర్సింగ్ కిషోర్,నందగిరి జగత్, చెదురువెల్లి సాయి,ఏనుగు శివ,నూకం వంశీ, కొండా నవీన్,చెదురువెల్లి మహేష్,బోయిని కిరణ్, అజయ్,తదితరులు పాల్గొన్నారు



# ఓటు చోరీ పై పోరాడుతున్న రాహుల్ గాంధీకి మద్దతుగా మల్కాజ్గిరి నేతలు

**క్రైమ్ మిర్రర్, మల్కాజ్గిరి:** జాతీయ కాంగ్రెస్ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశంలో జరిగిన అవినీతి చర్య అయిన ఓటు చోరీ కోసం పోరాడుతున్న



పక్షంలో దానికి మద్దతుగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు సోమవారం మౌలాలి చౌరస్తా వద్ద ఓటు చోరీ ప్రజలకు తెలిసేందుకు డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో మౌలాలి చౌరస్తాలో ఆటో పై డిస్ప్లే ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. రాబోయే రోజుల్లో బిజెపికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డివిజన్ ప్రెసిడెంట్ సంపత్ గౌడ్ సీనియర్ నాయకుడు అరుణ్ గౌడ్, హమీద్ భాయ్ ఫారుక్ మైముదా మేడం భాగ్యారాన్ని షకీల్ పాండురంగ చారి మల్లేష్ కృష్ణ కుమార్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# డీజేలు పెడితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటాం: సీఐ నాగార్జున

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** వినాయక చవితి పండగ సందర్భంగా వినాయక మండపాల వద్ద డీజే లు పెట్టడం, డీజే లు పెట్టి ఊరేగింపులు నిర్వహించడం వాటికి అనుమతి లేదని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి హెచ్చరించారు. సోమవారం కల్వకుర్తి మండల పరిధిలోని డీజే యజమానులు, ఆపరేటర్లతో కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో సమావేశం నిర్వహించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం వారిని స్థానిక తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు.



# మట్టి వినాయకుని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం

✦ సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్



**యాదాద్రి భువనగిరి, ఆగష్టు 25(క్రైమ్ మిర్రర్):**సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ వినాయకుడిని ప్రతిష్టించే ప్రతి ఒక్కరికి మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మన హిందూ సంప్రదాయాలు కాపాడుతూ గౌరవించుకోవాలని ప్రతి ఒక్కరికి ప్రతిగా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను

# రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయాలనీ



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 25(క్రైమ్ మిర్రర్):**రాష్ట్ర రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఐదు నెలల కమిషన్ రానందున అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం సంస్థాన్ నారాయణ పూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన గౌరవ వేతనం 5000, ఇన్సూరెన్స్, హమాలీ దిగుమతి భరించాలని ఏనెల కమిషన్ ఆ నెలలో డీలర్ ఖాతాలో జమ చేయలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ను నేరుగా పాత పద్ధతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు కమిషన్ ఒకేసారి విడుదల చేసి డీలర్ల ఖాతాలో జమ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు దూడల బుచ్చయ్య మండల గౌరవ అధ్యక్షుడు మహేశ్వర స్వామి జిల్లా ఉపాధ్యక్షుడు యాదయ్య మండల ఉపాధ్యక్షుడు చిలుకూరి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కొండూరు శంకరయ్య డీలర్లు కొన్ రెడ్డి లక్ష్మయ్య, బి లింగయ్య, పి సత్తయ్య, ప్రతాప్ రెడ్డి జగదీశ్వరి, అనసూయ, వినోద, డి విజయలక్ష్మి, హేమలత, అరుణ్ కుమార్, నరసింహ, రాజు నాయక్ ఆంగోత్ పాండు నాయక్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

# టోర్నమెంట్ సెలక్షన్స్ ప్రారంభం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నల్గొండ జిల్లా తరపున చిట్యాల మండల స్థాయి టోర్నమెంట్ కం సెలెక్షన్స్ జడ్పీహెచ్ఎస్ పెద్దకాపర్తి పాఠశాలలో ప్రారంభమైనవి. ఈ కార్యక్రమానికి ఎదుళ్ల రఘుపతి రెడ్డి విజేతల కు ప్రైజ్లు మరియు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్ ఏ ఓ యోగింద్రనాథ్ ఎంఈఓ సైదా నాయక్, జడ్పీహెచ్ఎస్ పెద్దకాపర్తి ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. శ్రీధర్ మరియు ఉపాధ్యాయులు లూకెందర్ రెడ్డి, రాధ, యశోదర రెడ్డి, కైలాష్, లచ్చి రెడ్డి, యాదగిరి రెడ్డి,రవీందర్, విజయలక్ష్మి, యుగంధర్ రెడ్డి, బ్రమ్మయ్య, శ్రీదేవి, రమణ, జానకి, గఫ్ఫార్, జోజి రాణి, శంబులింగం తదితరులు పాల్గొన్నారు.

# చీమలకొండూరు నుండి మోటకొండూరు వెళ్లే రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలి – సిపిఎం




**చీమలకొండూరు, ఆగష్టు 25(క్రైమ్ మిర్రర్):** సిపిఎం పార్టీ చీమలకొండూరు శాఖ ఆధ్వర్యంలో పోరుబాటలో భాగంగా చీమలకొండూరు వయా ముస్తాలపల్లి మీదుగా మోటకొండూరు వరకు బీటి రోడ్డు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య డిమాండ్ చేశారు. భువనగిరి జిల్లా కేంద్రం నుండి చీమలకొండూరు మీదుగా ముస్తాలపల్లి నుండి మోటకొండూరు వెళ్లే రోడ్డు గుంతల మాయంగా మారి అనేక ప్రమాదాలకు కారణం అవుతున్నది రోజు అనేకమంది ప్రజలు విద్యార్థులు వ్యాపారస్తులు పరిశ్రమలో పనిచేసే కార్మికులు అనేకమంది రోడ్డుపై వెళ్తుంటారు గుంతల మయంగా మారిన రోడ్డు వల్ల ప్రమాదాలు జరిగి అంగవైకల్యంతో ఇబ్బందులు పడుతున్న వారు కొంతమంది ప్రాణాలు కోల్పోయిన వారు అనేకమంది ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిశీలన చేయడం జరిగింది. గ్రామంలో అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు పెన్షన్లు ఇందిరమ్మ ఇల్లు గ్రామపంచాయతీ కార్యాలయం పూర్తి కానందున నిధులు మంజూరు చేసి పనులను వెంటనే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ప్రజా సమస్యలపై అధికారులను ప్రజా ప్రతినిధులను ప్రజలను సమీకరించి నిలదీసే రోజులు వస్తున్నాయని సిపిఎం ప్రజా పోరాటాలకు సిద్ధమవుతుందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోడ ఆంజనేయులు రావుల పోశయ్య రావుల కిష్టయ్య మాదాను జోజీ జంగంపల్లి రాములు పల్లెర్ల యాదగిరి ఎలిమినేటి ఐలయ్య రావుల రాజు వడ్డేబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వార్ధపూరితంగా ఉపాధ్యాయుల డిప్యూటేషన్లు



**క్రైమ్ మిర్రర్,మంగపేట :** మండల విద్యాశాఖ ఉపాధ్యాయుల డిప్యూటేషన్లను ఎంఈఓ తన ఇష్టానుసారంగా,స్వార్ధపూరితంగా చేస్తుండడంతో విద్యాశాఖ కుంటుపడుతుందని టీఎస్.యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరానికి జూన్ మాసంలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు అనుగుణంగా డిప్యూటేషన్ జీవో విడుదల చేయగా మండల ఉపాధ్యాయుల డిప్యూటేషన్ల పై ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో నిర్ణయం తీసుకొని లిస్టును డీఈవో కార్యాలయానికి పంపించగా వారు ఫైనల్ లిస్టును పంపి నెల రోజులు అవుతున్నా ఎంఈఓ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని దీంతో ఎంపీపీఎస్ రేగులగూడెం పాఠశాలలో 36 మంది విద్యార్థులకు ఒక్క ఉపాధ్యాయుడితో విద్యాబోధన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి ఎంఈఓ వ్యతిరేకంగా కొంతమంది ఉపాధ్యాయుల పై కక్షతో డిప్యూటేషన్ల పై పంపించి కొంతమందిని పంపించకపోవడంతో పాఠశాల విద్యార్థులకు సరైన బోధన అందడం లేదని అధికారులు ఈ విషయాన్ని పరిశీలించి ఏకోపాధ్యాయ పాఠశాలకు న్యాయం చేయాలని కోరారు.

## జాతీయ స్థాయి కుంగ్ ఫు,కరాటే పోటీలో ప్రతిభ కనబరిచిన కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు


**చౌటుప్పల్,ఆగష్టు 15(క్రైమ్ మిర్రర్):** విద్యార్థులు చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వలన శారీరక దృఢత్వం, మనోధైర్యం, మేధస్సు తమకు తాము రక్షించుకోడానికి దోహదపడుతుందని కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ గుత్తా కవిత గోపాల్ రెడ్డి అన్నారు. హైదరాబాదులో జరిగిన 26వ జాతీయ స్థాయి కుంగ్ఫూ కరాటే పోటీలలో కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ కనబరిచినట్లు పతకాలు కైవసం చేసుకున్నట్లు వారు తెలిపారు. సోమవారం పాఠశాల ఆవరణంలో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారం వెండి బ్రాంచ్ పథకాలను విద్యార్థులకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి రమేష్ గౌడ్ శిక్షకులు వి అనిల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.





# తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** వ్యవసాయ రంగానికి సరిపడా యూరియా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేసి తహశీల్దార్ కృష్ణా నాయక్ కు వినతి పత్రం అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా ను రైతులకు సరిపడా పంపిణీ చేయటం లో విఫలం అయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్,మండల నాయకులు అరూరి శ్రీను, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు నర్సింహా, పంది నరేష్,కందగట్ల గణేష్, కోనేటి రాములు, శంభయ్య,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## రాజు గారి విందు ఫ్యామిలి రెస్టారెంట్ ను ప్రారంభించిన మేయర్ పునుకొల్లు నీరజ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** బోనకల్ క్రాస్ రోడ్ లో రాజు గారి విందు ఫ్యామిలి రెస్టారెంట్ ను 26వ డివిజన్ కార్పోరేటర్, మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. విశిష్ట అతిథులు 39వ డివిజన్ స్థానిక కోర్పొరేటర్ మదూరి ప్రసాద్, ఒకటవ పట్టణం సిఐ తాటిపాముల కరుణాకర్‌లు మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన క్వాలిటీ బిర్యాని అందించి వారి మనలను పొందాలని సూచించారు. అనంతరం రెస్టారెంట్ యజమాని నాగరాజు మాట్లాడుతూ నగరం లో ప్రస్తుతం ఉన్న పోటీ మార్కెట్ నందు రుచికరమైన వెజ్-నాన్వెజ్ బిర్యానీ మరియు నాన్ వెజ్ స్టాటర్స్ పట్టణ పుర ప్రజలకు క్వాలిటీ తో అందరికి సరసమైన రేట్లతో అందుబాటులోకి తీసుకొచ్చామని కావున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మదూరి సైదారావు, పాలకుర్తి నాగేశ్వరరావు, బొమ్మిశెట్టి రమేష్ , జీవీవీఎల్ నరసింహారావు, తిరుమలశెట్టి జయప్రకాష్, బిజెపి ఒకటవ టౌన్ అధ్యక్షులు గడిల నరేష్, ప్రధాన కార్యదర్శి పాలేపు రాము, బండ్ల రిగాన్, ఊరుకొండ ఖాదర్ లు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## బి ఎల్ ఆర్ హోటల్ కేఫ్ ప్రారంభించిన ఖమ్మం మేయర్ నీరజ

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం నగరం చెరువు బజార్ బోనకల్ క్రాస్ రోడ్డులో బిఎల్ఆర్ హోటల్ కేఫ్ ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ యజమాని సయ్యద్ ఉద్దండు- సొందు బీ మేయర్ కు పూల మొక్క బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నాణ్యమైన ఆహార అబద్ధాలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఖమ్మం నగర డిప్యూటీ మేయర్ పాతిమా జోహారా దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాహెబ్ ముస్లిం మైనార్టీ నాయకులు టెలికాం అడ్వైజింగ్ మెంబర్ ఇమామ్ బాయ్ స్థానిక కార్పొరేటర్ మాదూరి ప్రసాదు 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి డివిజన్ నాయకులు మాదూరి సైదారావు హృదయపూర్వక సంఘం నాయకులు షేక్ జానీ ఆరిఫ్ మిలిటరీ హోటల్ ఎండి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



# మట్టి వినాయకులతోనే పూజలు చేద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం.

సింగరేణీయులకు డైరెక్టర్ గౌతమ్ పొట్రు విజ్ఞప్తి

**భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 25 :** వినాయక చవితి సందర్భంగా సింగరేణి కార్మికులు, అధికారులు మట్టి వినాయక ప్రతిమలతో పూజా కార్యక్రమాలు నిర్వహించాలని, తద్వారా తమ వంతుగా పర్యావరణకు దోహదపడాలని సింగరేణి డైరెక్టర్ పర్సనల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ గౌతమ్ పొట్రు పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం ఆయన మట్టి వినాయక ప్రతిమలను ఉద్యోగులకు, అధికారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణహిత మైనింగ్ కు మారుపేరుగా నిలుస్తున్న సింగరేణి సంస్థ, పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను తమ ఉద్యోగులు నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తుందని, కనుక ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ మట్టి ప్రతిమలతో వినాయక చవితిని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన వినాయక ప్రతిమలు నిమజ్జనం అనంతరం చెరువుల్లో, జలాశయాలలో జల కాలుష్యానికి కారణం




అవుతున్నాయని, దీనిని నివారించాలంటే మట్టి విగ్రహాలతో వినాయకుని పూజా కార్యక్రమాలు జరుపుకోవడం ఎంతో శ్రేయస్కరమని, తద్వారా మన పూర్వీకుల సాంప్రదాయాన్ని తిరిగి కొనసాగించిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం మార్కెటింగ్ టి.శ్రీనివాస్, సింగరేణి భవన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ పాఠశాలలలో పిల్లలను చేర్పించండి

కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 25:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ పాఠశాలలలో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. జిల్లాలోని 21 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీకి తరగతుల ప్రారంభించడానికి ప్రభుత్వము నుండి అనుమతి వచ్చిన సందర్భంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ ఈ 21 పాఠశాలల పరిధిలోని నాలుగు సంవత్సరాలు నిండిన బాల బాలికలను ప్రీ ప్రైమరీ తరగతులలో జరిపించడానికి మండల విద్యాశాఖ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ పిల్లలకు కావలసిన యూనిఫామ్, పుస్తకాలు, క్రీడా పరికరాలు, అందించనున్నామని, పాఠశాలను రంగులతో ఆకర్షణీయంగా తయారు చేసి పిల్లలను ఆకర్షించాలని అన్నారు. ఈ పిల్లలకు మధ్యాహ్న భోజనం అదేవిధంగా అల్పాహారం కూడా అందించనున్నామని కలెక్టర్ తెలిపారు. పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు చేసి వారికి కావలసిన వైద్య సహాయం కూడా అందించడానికి ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ



అధికారిని ఆదేశించారు. పిల్లలకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో మండల విద్యాశాఖ అధికారులు ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, ప్రతి పాఠశాలలో కనీసం 20 మంది పిల్లలు ఉండేటట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 1వ తేదీ నాటికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేసి పిల్లలను ఒక పండగ వాతావరణం లో పాఠశాలల్లో చేర్పించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.




## కేదార్నాథ్ ఆలయ నమూనాలో గణేష్ మండపం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్లోని తిరుమల నగర్ గణేష్ ఉత్సవ సమితి 25వ రజతోత్సవ సందర్భంగా వినాయక చవితి వేడుకల్లో భాగంగా కేదార్నాథ్ ఆలయ నమూనాలో గణేశ మండపం నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుమల నగర్ కాలనీలోని హరిహర క్షేత్రం వద్ద తిరుమల నగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ సమితి 25 ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గణనాథునికి మంగళారతులతో ఘన స్వాగతం పలికారు.

## విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్పేట్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు మధ్యాహ్న భోజన అనంతరం పాఠశాల ఆవరణలోని అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంక్ మాన్యువల్ వద్దనే చేతులు ప్లేట్లు కడగడం చేస్తున్నారని దీనివలన నీరు కలుషితమై విద్యార్థులకు మరియు ఆ నీటిని వినియోగించే ఇతరులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని దీనిపై పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలంటూ ఈ విషయాన్ని ఇప్పటికే కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని ఇటువంటివి మళ్లీ జరగకుండా అధికారులు దృష్టి పెట్టాలని లేనియెడల తీవ్ర నిరసనకు దిగుతామని రామకృష్ణారెడ్డి తెలిపారు.



# వైభవోపేతంగా ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ



ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి): వైభవోపేతంగా, ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, వైభవోపేతంగా జరగాలని అన్నారు. వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఘనంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా, నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో మంచి ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. నవరాత్రి వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లాలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడా విద్యుత్ షాక్ గురికాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ కాకుండా ఏర్పాట్లు చేయాలని, ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు అధికారులతో పూర్తి స్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 7 చోట్ల ఎక్కువ సంఖ్యలో నిమజ్జనం జరిగే ప్రాంతాల వద్ద అవసరమైన బారికేడ్లు, క్రేన్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం అమ్మడానికి వీలు లేదని, మద్య నిషేధం కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము తేలు కాటు మందులు అందుబాటులో పెట్టాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద 3 షిఫ్టుల్లో పారిశుద్ధ్య సిబ్బంది నియమించి పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లలో అదనపు డ్రైవర్ లు, క్రెయిన్ మరమ్మత్తు చేసే మెకానిక్ లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు నాడు ఉదయం 6 గంటల వరకు క్రెయిన్ లు సిద్ధంగా ఉండాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో అడ్డు వచ్చే చెట్టు కొమ్మలను తొలగించాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన మేర గజ ఈతగాళ్ళ ను షిప్టుల వారిగా నియమించాలని, స్విమ్మర్స్ తో ముందుగానే చర్చించి వారికి షిఫ్టు వివరాలు తెలియజేయాలని అన్నారు. ప్రతి వినాయక మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, హెల్త్ మొదలగు ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలతో కూడిన చిన్న పోస్టర్ ప్రదర్శించాలని అన్నారు. గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. నిమజ్జన పాయింట్ లకు అప్రోచ్ రోడ్డు సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో ప్రతి వినాయక విగ్రహం మండపం రిజిస్టర్ కావాలని, ప్రతి విగ్రహం వద్ద చేసే ఏర్పాట్ల వివరాలు ముందుగానే తెలుసుకోవాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే ఇంటర్నెట్, కేబుల్ లను సరి చేయాలని అన్నారు. ప్రతి గణేష్ మండపానికి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ కనెక్షన్ అందిస్తుందని, మండపానికి విద్యుత్ కనెక్షన్ ను లైన్ మెన్ అందిస్తారని, ప్రజలు ఎవరు అనవసరంగా విద్యుత్ కనెక్షన్ పెట్టబోయి ప్రమాదాలకు గురి కావద్దని కలెక్టర్ కోరారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజ సూర్యాస్తమం కంటే ముందే సాయంత్రం 4.00 గంటల ప్రాంతంలో ప్రారంభించాలని ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు. నిమజ్జనం నాడు విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకోవాలని, విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలని అన్నారు. వినాయక మండపం సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపు ఉంటే, అబ్కారీ శాఖ అధికారులు వెంటనే కట్టడి చేయాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు వివాదాస్పద ప్రాంతాల్లో మండపాలు పెట్టవద్దని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద త్రాగునీటి సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఆర్టిసి నుంచి డ్రైవర్లు, మెకానిక్ లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరపడానికి సంపూర్ణ సహకారం పోలీస్ శాఖ నుంచి అందిస్తామని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ నగరాలు, పట్టణ స్థాయిలో కూడా వినాయక నిమజ్జనం, నవరాత్రి ఉత్సవాలపై రివ్యూ సమావేశం నిర్వహించాలని అన్నారు. మున్సిపాలిటీ స్థాయిలోనే వివిధ శాఖల మధ్య కోఆర్డినేషన్ ఉండాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ, పోలీస్ బందోబస్తు, విద్యుత్ సరఫరా, ఫైర్ సేఫ్టీ చాలా కీలకంగా పరిగణించాలని అన్నారు. అనంతరం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మ శ్రీ, టీజీ ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు వి. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, ఇరిగేషన్ అధికారి వెంకట్రామ్, జిల్లా రవాణా అధికారి వెంకట రమణ, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఖమ్మం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, ఎఫ్.ఆర్.ఓ. నాగేశ్వర రావు, ఈఈ పంచాయతీ రాజ్ యు. మహేష్ బాబు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవీందర్, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, స్థంభాద్రి గణేష్ ఉత్సవ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యాసాగర్, కార్యదర్శి జైపాల్ రెడ్డి, కన్వీనర్ ప్రసన్న కృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు సాయి కిరణ్, అధికారులు, పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయాలని తాసిల్దార్‌కి వినతి

చిట్యాల క్రైమ్ మిర్రర్ : రాష్ట్ర రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఐదు నెలల కమిషన్ రానందున అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చిట్యాల మండల తహసీల్దార్ కృష్ణ నాయక్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన గౌరవ వేతనం , ఇన్సూరెన్స్, హమాలీ దిగుమతి భరించాలని ఏనెల కమిషన్ ఆ నెలలో డీలర్ ఖాతాలో జమ చేయలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ను నేరుగా పాత పద్ధతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు కమిషన్ ఒకేసారి విడుదల చేసి డీలర్ల ఖాతాలో జమ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్లు పాల్గొన్నారు





# బాలాపూర్ గణనాథుని దర్శనానికి రావాలంటూ ముఖ్యమంత్రికి ఆహ్వానం

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): బాలాపూర్ లోని గణనాథుని దర్శనానికి విచ్చేయాలంటూ జూబ్లీహిల్స్ లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బాలాపూర్ గణనాథుని దర్శనానికి విచ్చేయవలసిందిగా ఆహ్వానించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్ రెడ్డి, బడంగ్ పేట్ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహ రెడ్డి, ఏఐసీసీ సంచార్ విచార్ బాగ్ కన్వీనర్ బోయపల్లి రాఘవేందర్, హైదరాబాద్ ఏఎంసీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిగిరింత దయ సాగర్ రెడ్డి.

# గణపతి ప్రతిమలను ఉచితంగా అందజేసిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి

కూకట్ పల్లి, ఆగస్ట్ 25 (క్రైమ్ మిర్రర్) : శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కి మట్టి వినాయక విగ్రహాలు కాలనీలో ఉచితంగా అందజేయడానికి గణపతి ప్రతిమలను రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కి సూచించారు. సోమవారం వెల్ఫేర్ కమిటీ సభ్యులు, అధ్యక్షులు, కార్యదర్శి, కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు, కాలనీవాసులకు వినాయక విగ్రహాలు అందజేశారు. అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఏ కార్యక్రమానికైనా ముందుండి విజయవంతంగా కమిటీ సభ్యులు కాలనీవాసుల సహకారంతో నిర్వహిస్తున్నామని, కమిటీ సభ్యులు కాలనీవాసులు నాకు బలం వారే బలగం అని అన్నారు. మీ అందరి ఆశీస్సులతో ఏ కార్యక్రమమైనా విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నానని, చెట్ల కొమ్మలు, విద్యుత్తు వైర్లు, కేబుల్ వైర్ కాలనీలో గణపతి నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసివేసామని అన్నారు. ఇందుకు సహకరిస్తున్న వివిధ ప్రభుత్వ అధికారులకు, పత్రిక సోదరులకు, కాలనీవాసులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపార్పు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాంచంద్రరావు, కమిటీ సభ్యులు జి ప్రసాద్, ఎస్ శ్రీధర్ రావు, సూర్యనారాయణ, సుధాకర్, తాండవ కృష్ణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## పర్యావరణాన్ని రక్షించుకోవడానికి మట్టి వినాయకులను పూజించండి

✦ మట్టి వినాయక ప్రతిమలను పంచిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 25 (క్రైమ్ మిర్రర్) :** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సోమవారం వినాయక చవితి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అందించిన మట్టి వినాయక విగ్రహాలను డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హోటల్ చౌరస్తా వద్ద కార్పొరేటర్ చేతులమీదుగా డివిజన్ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంది కావున మట్టి విగ్రహాలను పూజించి వినాయక పండుగ ఘనంగా జరుపుకోవాలని అన్నారు. విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, విషపదార్థాలు ఉపయోగించడం వల్ల వృక్ష, జంతు జీవనంపై ప్రభావం పడుతుందన్నారు. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది కాబట్టి ప్రజలందరూ మట్టి గణనాథులనే పూజించాలని తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, మల్లేష్, షౌకత్ అలీ మున్నా, లింగం, రాజుగౌడ్, అర్వరవి, సంపత్, ఎస్ఆర్ పి ఎ నాగేశ్వర నాయక్, ఎస్ఎఫ్ఏ మల్లేష్, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ కుమారస్వామి జన్మదిన వేడుకలు

✦ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 25 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి లోని కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ కుమారస్వామి జన్మదినము సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వేడుకల్లో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన సొంత నిధులతో 25 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం కుమారస్వామి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా వారికి శిక్షణ తరగతులు నిర్వహించి అనంతరం కుట్టు మిషన్లు అందించడం ఎంతో సంతోషంగా ఉందని, అంతేకాకుండా కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రత్యేకంగా మహిళలకు పార్కులను నిర్మించడం, వారు ఆర్థికంగా బలపడడానికి తక్కువ వడ్డీ రుణాలు అందించడం, వృత్తి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బి ఆర్ ఎస్ నాయకులు రాజేష్ రాయి, తదితరులు పాల్గొన్నారు.



# రజక ఫెడరేషన్ చైర్మన్ను నియమించి 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి: గోపి రజక

✦ వికారాబాద్ జిల్లాలో కొత్తవారికి డైరెక్టర్ లుగా అవకాశం ఇవ్వాలి :యాదయ్య



**వికారాబాద్, ఆగష్టు 25(క్రైమ్ మిర్రర్):** సాధించుకున్న బంగారు తెలంగాణ ఏర్పాటైన నాటి నుంచి గత ప్రభుత్వాన్ని ఇప్పుడున్న ప్రభుత్వాన్ని అనేక సార్లు వినతుల ద్వారా ప్రెస్ మీట్ల ద్వారా రజక ఫెడరేషన్ చైర్మన్ ను నియమించి 1000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాలను కోరడం జరిగింది కానీ ఇంతవరకు చైర్మన్ ను ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరమని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక వాపోయారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి పరిగి నియోజకవర్గ అధ్యక్షులు సిహెచ్ యాదయ్య అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన జిల్లా నాయకుల సమావేశానికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ మొగులయ్య,జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్, జిల్లా యూత్ అధ్యక్షులు అనిల్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ప్రజాసంక్షేమ ప్రభుత్వంలో రజక కులవృత్తిదారులకు న్యాయం జరగాలంటే ఫెడరేషన్ చైర్మన్ ను నియమించి 1000 కోట్లు నిధులు కేటాయించాలని గోపి రజక ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని కోరారు. వికారాబాద్ జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి గారు 11 ఫెడరేషన్ లకు నోటిఫికేషన్ జారీ చేసి రజక డైరెక్టర్ లుగా గతంలో కేటాయించిన వారిని కాకుండా కొత్త వారికి అవకాశం కల్పించాలని పరిగి నియోజకవర్గ అధ్యక్షులు సి హెచ్ యాదయ్య సంబంధిత అధికారులను కోరారు. జిల్లా సమావేశానికి జిల్లా నాయకులు ప్రభాకర్,జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్,జిల్లా కార్యదర్శి మల్లేష్, జగన్, లక్ష్మీ,అనీల్, నర్సాపురం చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం టియుడబ్ల్యూజే [ఐ జె యు] తోనే సాధ్యం

✦ వచ్చేనెల ఐదు వరకు సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

✦ కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టు సమస్యలను పరిష్కరించకపోవడం దారుణం

✦ ఐక్యమత్యంగా ఉంటేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయి

✦ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు




**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 25 (క్రైమ్ మిర్రర్) :** జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ లిస్టు సంఘం (టి యు డబ్ల్యూ జె ) నిరంతరం పాటుపడుతుందని సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అన్నారు. సోమవారం సూరారంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం పటిష్టత కోసం సభ్యులు పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 5వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ సభ్యులుగా నమోదు చేయాలని సూచించారు. సంఘంలో సభ్యులైన వారి వివరాలు కార్మిక శాఖలో నమోదు చేయించబడతాయని తెలిపారు. తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఐక్యమత్యంతో ఉంటేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై చొరవ చూపకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోతే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, సాయిబాబాలు మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపుమేరకు కార్యవర్గ సభ్యులంతా సభ్యత నమోదులను చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలో సభ్యత్వ నమోదుకు బాధ్యులను వేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్రా చారి, దయాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారి శేషారెడ్డి, స్థానిక సభ్యులు గ్రంథాలు, రాజేందర్, కృష్ణ గౌడ్, శాంతన్, శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న రాష్ట్ర బీసీ నాయకులు



**కూకట్ పల్లి, ఆగస్టు 25 (క్రైమ్ మిర్రర్) :** స్థానిక సంస్థల ఎన్నికలలో 42 బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య హైదరాబాద్ ఇందిరా పార్క్ నందు నిర్వహించిన సత్యాగ్రహ దీక్షలో పాల్గొని సంఘీభావం మద్దతు తెలియజేసిన తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగా సంస్థ అధ్యక్షులు కొడపాక కుమారస్వామి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, కార్యనిర్వక అధ్యక్షులు జీ. బ్రహ్మేంద్ర రావు, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, పృథ్వి గౌడ్, రామ్ మూర్తి గౌడ్, నంద గోపాల్, రాష్ట్ర నలుమూలల నుంచి బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపినారు.



## వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేత

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం మునుగోడు మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ అన్నారు.. మండల వ్యవసాయ అధికారి పద్మజ కు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.. మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి సరిపడా యూరియా అందించడంలో విఫలమైందని, రైతులకు సరిపడా యూరియా అందజేయాలని డిమాండ్ చేశారు.. యాసరానీ శ్రీను, వేముల లింగస్వామి రైతులు అంజయ్య ,లింగయ్య పాల్గొన్నారు.

# ఆమనగల్లు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

- ఒక్కరు కూడా అనారోగ్యానికి గురికావద్దు
- ఈ సీజన్లో ప్రజలు తగు చర్యలు తీసుకోవాలి
- గ్రామ కార్యదర్శి షేక్ సయ్యద్ జాన్..

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** ఎప్పుడొచ్చామన్నది కాదన్నయ్యా మ్యాటరు.. గ్రామ ప్రజల పట్ల ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తున్నాము అన్నదే ముఖ్యం అన్నట్లు ముందుకు అడుగులేస్తున్న కార్యదర్శి... వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ఆ గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. గ్రామ ప్రజలకు పలు సూచనలు చేశారు.. దీంతో గ్రామ ప్రజలు ఆ కార్యదర్శికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలము ఆమనగల్లు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పాములపహాడ్ దవాఖాన డాక్టర్ సత్యనారాయణ తన సిబ్బందితో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి షేక్ సయ్యద్ జాన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలం సీజన్ కావడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున గ్రామంలో ప్రజలు ఏ ఒక్కరు కూడా



అనారోగ్యానికి గురికాకుండా ఉండాలని ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు.. దాదాపు 100 మంది పైగా గ్రామస్తులకు వైద్యసిబ్బంది బీపీ, షుగర్, థైరాయిడ్, మలేరియా, టైఫాయిడ్, ఈసీజీ వంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, హెచ్ఇఓ వెంకన్న, ఏఎన్ఎం లు జీనత్ జహాన్, జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, వెంకన్న కంప్యూటర్స్, అలాగే గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



## గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేద ప్రజలకు నివసించే చోటే పట్టాలు మంజూరు చేయాలి

- తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన గంధం సుమన్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 25 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేద ప్రజలకు నివసించే చోటే పట్టాలు మంజూరు చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ తాసిల్దార్ స్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజవర్గం ప్రాంతంలో గౌటాన్ బంజారా భూములు నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేద ప్రజల కుటుంబాలకు పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేసి జీవనో ఉపాధి కొరకు వలస వచ్చిన పేద కుటుంబాలకు జీవన ఉపాధి లేక అద్దె ఇంట్లో రెంట్లు చెల్లించలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎక్కడైతే నివాసము ఉంటున్నారో అక్కడ నిరుపేదలకు పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ గ్రేటర్ అధ్యక్షులు బండి అజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన రేషన్ డీలర్లు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** గత 5 నెలలుగా పెండింగ్ లో ఉన్న రేషన్ డీలర్ల కమిషన్ డబ్బులు విడుదల చేసి డీలర్ల ఖాతాల్లో జమ చేయాలని కోరుతూ రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ఉడుత సైదులు ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు ఇన్చార్జి తహసిల్దార్ నరేష్ కు వినతిపత్రం అందజేశారు...మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు..






## ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఎంచుకోవాలి

- బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా సోమవారం 2వ డివిజన్‌లోని క్యారీవెల్ హోమ్స్‌లో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రై నేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకటరెడ్డి, వార్డు ఆఫీసర్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## గణేష్ ఉత్సవాలను ప్రజలంతా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలి

- రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉపకమీషనర్ సురేందర్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** గణేష్ ఉత్సవాలను ప్రజలంతా ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉపకమీషనర్ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో మండపాల నిర్వాహకులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో గణేష్ ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాజేంద్రనగర్ పత్తికుంట, పల్లెచెరువుల వద్ద నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వాయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాములు, రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి సీఐలు, ట్రాఫిక్ సీఐ సిహెచ్ రాజు, జలమండలి జీఎం, విద్యుత్ అధికారులు, జీహెచ్ఎంసీ ఈఈ, ఏఎంవోహెచ్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజలు చేయడం ద్వారా పర్యావరణం బాగుంటుందని మణికొండ వాసి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వోలం యాగిరి పేర్కొన్నారు. పర్యావరణ రక్షణ దృష్టిలో ఉంచుకోని ప్రతి సంవత్సరం లాగనే ఈ సంవత్సరం కూడా వినాయక చవితికి మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామన్నారు. గత రెండు రోజుల నుంచి రోడ్ నెంబర్ 17, అల్కాపూర్ టౌన్‌షిప్‌లో గల వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీసు ఆవరణలో మట్టి వినాయకులకు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మట్టి విగ్రహాలను తీసుకుంటున్నారన్నారు. ఇప్పటి వరకు దాదాపు 600 మట్టి విగ్రహాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.

## వినాయక్‌నగర్‌లో మంచినీటి ఇబ్బందులను పరిష్కరించాలి

✦ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు అక్కెం రఘుయాదవ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** అధికారులు ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా చూడాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు అక్కెం రఘుయాదవ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్, దుర్గా కన్వెన్షన్ ప్రాంతంలోని బస్తీలతో పాటు కాలనీలో మంచినీటి కొరత గత మూడు రోజుల నుంచి ఉందన్నారు. వాటర్ రాకపోవడంతో బస్తీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇదే విషయాన్ని తన దృష్టికి తీసుకురావడంతో సోమవారం జలమండలి అధికారులకు కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి ప్రజల మంచినీటి ఇబ్బందులను తొలగించేలా శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్‌ముదిరాజ్, మంచర్ల చిరంజీవి, నాగరాజు, శంకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## కేబుల్ వైర్లు తొలగించడంతో మణికొండ రవాణా శాఖ కార్యాలయంలో స్తంభించిన సేవలు






**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ రవాణా శాఖ కార్యాలయంలో సోమవారం సేవలు స్తంభించాయి. విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించాలన్న ప్రభుత్వ ఆదేశాలతో ఐదు కిలోమీటర్ల మేర విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్స్‌ను అధికారులు తొలగించారు. కేబుల్ వైర్లు తొలగింపుతో ఆర్టీఏ కార్యాలయానికి ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. కార్యాలయానికి ధరఖాస్తుదారులు వందల సంఖ్యలో చేరుకోవడంతో పూర్తిగా రద్దీగా మారింది. లైన్ లేకపోవడంతో చాలా సేపు కార్యాలయంలో వేచి ఉన్న వాహనాదారులు సేవలు అందుబాటులో లేవని అధికారులు, సిబ్బంది తెలపడంతో వెనుతిరిగారు. మంగళవారం నుంచి సేవలు పునరుద్ధరించనున్నట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు.



## రోడ్లపై ఎక్కడపడితే అక్కడ పడి ఉన్న కేబుల్ వైర్లను తొలగించాలి

✦ మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు సంగం శ్రీకాంత్

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో కేబుల్ వైర్లను కట్ చేసిన అధికారులు వాటిని రోడ్డు మధ్య నుంచి తొలగించకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు సంగం శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం మణికొండ మున్సిపాలిటీ కమీషనర్ అందుబాటులో లేకపోవడంతో మేనేజర్ శ్రీధర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అక్కరకు రాని కేబుల్ వైర్‌లను మున్సిపల్ అధికారుల అనుమతితో తొలగించారా లేదా తెలియపరుస్తూ బాధ్యత లేకుండా వాటిని ఎక్కడివి అక్కడనే వేసి ఉంచడం వారికి నోటీసులు జారీ చేశారా అని అన్నారు. వైరుల వలన ప్రతి కాలనీలోని చిన్నాపెద్ద రోడ్లన్నీ రహదారి బాటసారులకు, వాహనాదారులకు, వ్యాపారులకు, వ్యాపార కూడళ్లకు వస్తు సామాగ్రి ఖరీదరు చేయటానికి వచ్చే ప్రజలకు ఎంతో ఇబ్బందికరంగా ఉందన్నారు.



సంబంధిత అధికారులతో వైర్లను తొలగింపజేయాలని లేదా ప్రత్యేకించి మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి ప్రజా సౌకర్యార్థం రోడ్డులపై ఉన్న కేబుల్ వైర్‌లను ప్రజల హితం కోసం సంస్థ వారితో తొలగింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుమన్, కందాడ ప్రవీణ్‌కుమార్, సీనియర్ నాయకులు గుట్టమీది నరేందర్, శ్రీధర్, భానుచందర్, సుమనలిని, తిరుపతి, హుస్సేన్, శ్రీనివాస్, గోపి, శ్రావణ్ పాల్గొన్నారు.

## విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రొత్సహిస్తున్నాం

**గండిపేట్(క్రైం మిర్రర్):** విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించేందుకు అన్ని రంగాల్లో ప్రొత్సహిస్తున్నామని ఎంజీఐటీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంజీఐటీ సిఎస్ఐ స్టూడెంట్ చాప్టర్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫ్యాకల్టీ, స్టూడెంట్స్?, ఇండస్ట్రీ ఎక్స్?పర్ట్? కలిసి టెక్నికల్ లెర్నింగ్‌ను ప్రొత్సహించే దిశగా ముందడుగు వేశారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.సుధాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వాలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రొఫెషనల్ బాడీలతో అనుసంధానం కావాలని పేర్కొన్నారు. హెచ్‌వోడీ ఈటీఇ, సిఎస్ఐ ఫ్యాకల్టీ అడ్వైజర్ ప్రొఫెసర్ ఎం.రమాబాయి ఈ చాప్టర్ ద్వారా ఎమర్జింగ్ టెక్నాలజీస్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు మార్గదర్శనం అందించేందుకు ప్రణాళిక వివరించారు. అజింక్య లోహాకరే క్వాంటమ్ కంప్యూటింగ్‌పై విశ్లేషణాత్మకమైన సెషన్ అందించి విద్యార్థులు ఇంటర్న్?షిప్స్?, పరిశోధన అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. జాతీయ స్థాయి సిఎస్ఐ




అకాడెమిక్స్?, ఇండస్ట్రీ కౌన్సిల్ అధిపతి చంద్ర దసకా మాట్లాడుతూ విద్యార్థులు సామాజానికి ఉపయోగకరమైన ప్రభావవంతమైన ప్రాజెక్టులను రూపొందించాలన్నారు. విద్యార్థులు మల్టీడిసిప్లినరీ టీమ్స్?లో భాగస్వామ్యం అవుతూ పని చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అతిథులకు మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భరత్‌కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలు, అభిమానాలు ఆశీస్సులతో తాను ముందుకు సాగుతానని తెలిపారు. తన రాజకీయ జీవితంలో అనునిత్యం కార్యకర్తలకు అండగా ఉన్నానని ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేశానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు రాచోటి శ్రీశైలం, ఎడ్మ సత్యం, మాజీ వైస్ ఎంపీపీ కొందూరు గోవర్దన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్లు బాలయ్య, సింగం విజయ్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు సూర్యప్రకాష్ రావు, సైదులుగౌడ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు, నాయకులు సాధిక్, వహీద్, తాహేర్అలీ, శ్రీధర్, ముత్యాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## క్రైమ్ మిర్రర్ కథనానికి స్పందన....వెలిగిన వీధి దీపాలు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలో పలు వార్డులలో వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో సోమవారం క్రైమ్ మిర్రర్ దినపత్రికలో వెలగని వీధి దీపాలు మునుగోడులో ఇబ్బందులు పడుతున్న ప్రజలు అనే శీర్షికతో వెలుబడిన కథనానికి మండల పంచాయితీ అధికారి స్పందించి సమస్యను పరిష్కరించారు..సిబ్బందితో పలువార్డులో వీధి దీపాలు వేయించారు..ఈ సందర్భంగా క్రైమ్ మిర్రర్ దినపత్రికకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పలు వార్డులో పనిచేయని ఆన్ ఆఫ్ బాక్స్ లు

సమస్యను పరిష్కరించాలని కోరుతున్న ప్రజలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో వీధిదీపాలు వెలగక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు..దీనికితోడు కొన్ని వార్డులో కుక్కలబెదడ . గవర్నమెంట్ ఆస్పత్రి వెనుకభాగం,బస్టాండ్ ,1 వ,4,6,8, వార్డులో అక్కడక్కడ గత కొంతకాలం నుండి వీధి దీపాలు వెలగడం లేదు,విధి దీపాల ఆన్ ఆఫ్ బాక్స్ లు పనిచేయక కొన్ని చోట్ల వెలగడం లేదు..ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ అధికారులు,సంబంధిత అధికారులు చర్యలు తీసుకోనీ వీధి దీపాలు వేయించాలని ప్రజలు కోరుతున్నారు..

# కల్వకుర్తిలో పర్యటించిన టాస్క్ బృందం



✦ స్కిల్ సెంటర్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తిలో పట్టణ కేంద్రంలో టాస్క్(తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న నూతన స్కిల్ సెంటర్ నిర్మాణం కోసం టాస్క్ బృందం సోమవారం కల్వకుర్తిలో పర్యటించింది. టాస్క్ సిఇఓ శ్రీకాంత్ సిన్హా సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లురవి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేసినట్లు చెప్పారు. ఈ స్కిల్ సెంటర్ ద్వారా స్థానిక యువతకు కంప్యూటర్ శిక్షణ, టెక్నికల్ కోర్సులు, పరిశ్రమలకు సంబంధించిన ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇచ్చి, స్వయం ఉపాధి అవకాశాలకు అందించేందుకు, ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ సెంటర్ ఏర్పాటు చేయనుందని అన్నారు..ముఖ్యంగా కంపెనీల అవసరాలు తెలుసుకొని విద్యార్థులను శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, నియోజక వర్గ గ్రామీణ ప్రాంతాల యువతకు మంచి అవకాశాలు కల్పించడమే కల్వకుర్తి లో ఏర్పాటు చేయబోయే స్కిల్ సెంటర్ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. టాస్క్ రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి, 15వ వార్డు మాజీ కౌన్సిలర్ షానావాజ్ ఖాన్ రజియా బేగం, ఐకృత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, గణేష్, శ్రీపతి, శేఖర్, శ్రీను పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ గణపతులను ప్రతిష్టించాలి

✦ పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి

✦ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ కోరారు. ఈనెల 27న జరుపుకునే వినాయక చవితి పర్వదినం సందర్భంగా సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించాలని సూచించారు. మత సామరస్యంగా ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ కలిసిమెలిసి ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్, మున్సిపాలిటీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన అంగన్వాడి, నూతన గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన

✦ ప్రతి గ్రామంలోని పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

✦ పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు

✦ మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** పిల్లలకు మొదటి అక్షరాలు, పౌష్టిక ఆహారాలు అందించేదే అంగన్వాడీ కేంద్రాలు అని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు... నల్గొండ జిల్లా వేములపల్లి మండలం పరిధిలోని సల్కునూర్ గ్రామంలో అలాగే మాడుగులపల్లి మండలం పాములపహాడ్ గ్రామాలలో నూతన అంగన్వాడి కేంద్రాలకు, నూతన గ్రామపంచాయతీ భవనాలకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సోమవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిల్లలకు మొదటి అక్షరాలు నేర్పించేది అలాగే పౌష్టిక ఆహారాలు అందించేది అంగన్వాడి కేంద్రాల్లోనే కాబట్టి ప్రతి గ్రామంలో నీ పిల్లలకు ఇవన్నీ అందుబాటులో ఉండాలని ఉద్దేశంతోనే ఈ నూతన అంగన్వాడి కేంద్రాల నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.. మన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇలా అనేక సంక్షేమాలు పేద ప్రజలకు అందించి ప్రజా ప్రభుత్వం గా ప్రజల మన్ననలు అందుకుంటుంది అని అన్నారు.. త్వరలో రాబోయే స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక సంఖ్యలో అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మాడుగులపల్లి జడ్పిటిసి పుల్లెంల సైదులు, గ్రామ కార్యదర్శి, పాములపహాడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సబ్బు హరికృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు మాంద్ర యాదగిరి యాదవ్, కాంగ్రెస్ నాయకులు తీగల సతీష్, మామిడి సైదులు, అంబేద్కర్, కునుకుంట్ల సైదులు (లండన్), శేషగాని సైదులు (బిజినెస్ మాన్), వెంకన్న, రాజు, నవీన్, మాజీ సర్పంచ్ ఉపేందర్, మాజీ ఎంపీటీసీలు గుండెపూరి లక్ష్మీనరసు, యాతం కళింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

